ఘాన్సీమియాగూడ పంచాయతీ విలీనంపై హైకోర్టు నోటీసులు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని ఘాన్సీమియాగూడ పంచాయతీని శంషాబాద్ మున్సిపాలిటీలో విలీనంపై ప్రభుత్వానికి గురువారం హైకోర్టు నోటీసులు జారీ చేసింది. పంచాయతీని విలీనం చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్స్ అమలును నిలిపివేయడానికి హైకోర్టు నిరాకరించింది. ఘన్సీమియాగూడ పంచాయతీని శంషాబాద్ మున్సిపాలిటీలో విలీనం చేస్తూ ప్రభుత్వం ఈనెల 2న జారీ చేసిన ఆర్డినెన్స్ ను సవాలు చేస్తూ అదే పంచాయతీకి చెందిన టి.సిద్ధయ్య, మరొకరు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావులతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరపు సీనియర్ న్యాయవాది సత్యంరెడ్డి వాదనలు వినిపిస్తూ.. విలీనం ద్వారా ప్రతి పనికీ శంషాబాద్ వెళ్లాల్సి వస్తుందని, అంతేగాకుండా పన్నుల భారం పడుతుందన్నారు. ఔటర్ రింగ్ రోడ్డుకు 7 కిలోమీటర్ల ఆవల ఉందని తెలిపారు. అందువల్ల దీనిని మున్సిపాలిటీలో విలీనం చేయరాదని కోరారు. వాదనలను విన్న ధర్మాసనం పంచాయతీలను మున్సిపాలిటీలో విలీనం చేయడం ద్వారా మెరుగైన వసతులు ఏర్పడతాయని వ్యాఖ్యానించింది. అభివృద్ధిని ఎందుకు అడ్డుకుంటారని ప్రశ్నించింది. మున్సిపాలిటీలో విలీనం చేయడం ద్వారా సౌకర్యాలు పెరిగి తద్వారా ప్రజల జీవన ప్రమాణాలు కూడా మెరుగుపడతాయని పేర్కొంది. కౌంటర్లు దాఖలు చేయాలంటూ ప్రతివాదులైన సాధారణ పరిపాలన పురపాలక, పంచాయతీ శాఖల ముఖ్యకార్యదర్శులు, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, శంషాబాద్ మున్సిపాలిటీలకు నోటీసులు జారీ చేస్తూ విచారణను 26వ తేదీకి వాయిదా వేసింది.

దృఢ సంకల్పంతో పని చేయండి

మీ వెంటే నేనున్నాను.. సిబ్బందికి సీపీ సీవీ ఆనంద్ భరోసా

గణేశ్ నిమజ్జనం, మిలాద్ ఉన్ నబీ ఊరేగింపులపై వరుస సమీక్షలు

సీపీ సీవీ ఆనంద్‌కు మొక్కను అందజేసి స్వాగతం పలుకుతున్న డీసీపీ కాంతిలాల్ సుభాష్

సిటీబ్యూరో, సెప్టెంబర్ 12 (నమస్తే తెలంగాణ): వచ్చే వారం జరిగే గణేశ్ నిమజ్జనం, మిలాద్ ఉన్ నబీ ఊరేగింపులకు సంబంధించిన బందోబస్తు ఏర్పాట్లపై జోన్ల వారీగా వరుస సమీక్షలు నిర్వహిస్తూ.. దృఢ సంకల్పంతో పనిచేయండి.. మీ వెంట నేనున్నాను.. అంటూ హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ సిబ్బందికి భరోసా ఇస్తున్నారు. గురువారం సౌత్ ఈస్ట్, ఈస్ట్‌జోన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ రెండు జోన్లలో అత్యంత సున్నితమైన ప్రాంతాలు ఉన్నాయని అధికారులకు పలు సూచనలు చేశారు. అధికారులు ఒత్తిడి లేకుండా ధైర్యంగా, స్వేచ్ఛగా పనిచేయాలని సూచించారు. కమ్యూనల్ రౌడీలు, ఇతర సంఘ విద్రోహ శక్తులపై నిఘా పెంచాలని, మత సామరస్యానికి భంగం కలిగించే వారికి కౌన్సెలింగ్ నిర్వహించి బైండోవర్ చేయాలని ఆదేశించారు. దృఢ సంకల్పంతో ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనే విధంగా మానసికంగా సిద్ధంగా ఉంటూ విధులు నిర్వహించాలన్నారు. ఈ ప్రయత్నంలో ఎలాంటి అవరోధాలు ఎదురైనా మీ వెంట నేనుంటానని పోలీస్ కమిషనర్ సిబ్బందికి భరోసా ఇచ్చారు. ఇటీవల జరిగిన పలు ఘటనలపై స్పెషల్ బ్రాంచ్ అధికారులు ఉన్నతాధికారులకు వివరించారు. గణేశ్ విగ్రహాల ఊరేగింపు సజావుగా సాగేందుకు క్షేత్ర స్థాయిలో గుర్తించిన ఇబ్బందులను సీపీ దృష్టికి తీసుకెళ్లారు. విగ్రహాల ఎత్తుకు తగ్గట్టుగా నిర్దేశిత మార్గాల్లో విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లాలని ట్రాఫిక్ అధికారులకు సీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో సౌత్‌ఈస్ట్ జోన్ డీసీపీ కాంతిలాల్ సుభాష్, ఈస్ట్‌జోన్ డీసీపీ బాలస్వామి, ట్రాఫిక్ డీసీపీ ఎన్.అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఖోఖో టైటిల్‌ను కైవసం చేసుకున్న.. కేశవ్ మెమోరియల్ జూనియర్ కళాశాల జట్టు

హైదరాబాద్ ఆట ప్రతినిధి, సెప్టెంబర్ 12: హైదరాబాద్ జిల్లా జూనియర్ కళాశాలల ఖోఖో టైటిల్‌ను కేశవ్ మెమోరియల్ జూనియర్ కళాశాల జట్టు కైవసం చేసుకున్నది. హైదరాబాద్ జిల్లా జూనియర్ కాలేజీ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం దోమలగూడలోని ప్రభుత్వ వ్యాయామ విద్య కళాశాల మైదానంలో అండర్-19 ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ చాంపియన్‌షిప్ పోటీలు ఘనంగా ముగిశాయి. బాలికల అండర్-19 ఖోఖో ఫైనల్స్‌లో కేశవ్ మెమోరియల్ జూనియర్ కళాశాల జట్టు 6-4 ఖోఖో పాయింట్ల తేడాతో కస్తూర్బా జూనియర్ కళాశాల జట్టుపై విజయం సాధించింది. విజేతలకు డీఐఈఓ డి.వడన్న, మలక్‌పేట జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చెన్నయ్య, హైదరాబాద్ జిల్లా జూనియర్ కాలేజీ గేమ్స్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ పి.జక్కయ్య, తెలంగాణ రాష్ట్ర జూనియర్ కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ బి.లక్ష్మయ్య తదితరులు బహుమతులను అందజేశారు.

బేగంపేట ఫ్లై ఓవర్‌పై డివైడర్‌ను ఢీ కొట్టిన డీసీఎం

బేగంపేట, సెప్టెంబర్ 12: డీసీఎం వాహనం అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ఈ ప్రమాదం గురువారం తెల్లవారు జామున బేగంపేట ఫ్లై ఓవర్‌పై జరిగింది. ఈ ఘటనతో గంటకు పైగా ట్రాఫిక్ స్తంభించిపోయింది. బేగంపేట ఎస్ఐ జయచంద్ర కథనం ప్రకారం.. గురువారం తెల్లవారు జామున బేగంపేట నుంచి పంజాగుట్ట వైపు సరుకుల లోడ్‌తో డీసీఎం వాహనం వెళ్తున్నది. ఈ వాహనం బేగంపేట ఫ్లై ఓవర్‌కు చేరుకోగానే అదుపుతప్పి రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్‌ను ఢీ కొట్టింది. దీంతో ముందు భాగంలో ఉన్న రెండు టైర్లు ఊడిపోయాయి. బ్రిడ్జిపైన ఏర్పాటు చేసిన ట్రాఫిక్ మాన్‌క్యూన్ (ట్రాఫిక్ పోలీస్ బొమ్మ) కూడా పూర్తిగా విరిగి పోయింది. తెల్లవారు జాము కావడంతో ట్రాఫిక్ పెద్దగా లేదు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని క్రేన్ సహాయంతో డీసీఎంను అక్కడి నుంచి తరలించారు. డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. డ్రైవర్ నిద్ర మత్తులో ఉండటం వల్లే ఈ ప్రమాదం జరిగి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. ఈ ప్రమాదంపై బేగంపేట పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలి మృతి

మేడ్చల్, సెప్టెంబర్ 12: రోడ్డు ప్రమాదంలో ఓ వృద్ధురాలు మృతి చెందింది. ఈ ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ కథనం ప్రకారం.. గుర్తు తెలియని ఓ (55) వృద్ధురాలు బుధవారం రాత్రి అత్వెల్లికి సమీపంలో ఉన్న రేకుల బావి వద్ద రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి, మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. మృతురాలి ఆచూకీ ఎవరికైనా తెలిస్తే మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో సమాచారమివ్వాలని ఇన్‌స్పెక్టర్ కోరారు.

తెలంగాణ జూనియర్ అథ్లెటిక్స్ చాంప్ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కె.శివసేనారెడ్డి, హైదరాబాద్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రొఫెసర్ రాజేశ్ కుమార్

తెలంగాణ అథ్లెటిక్స్ చాంప్ బ్రోచర్ ఆవిష్కరణ

హైదరాబాద్ ఆట ప్రతినిధి, సెప్టెంబర్ 12: తెలంగాణ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ బ్రోచర్‌ను తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కె.శివసేనారెడ్డి, హైదరాబాద్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఉస్మానియా యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజేశ్ కుమార్ ఆవిష్కరించారు. లాల్ బహదూర్ స్టేడియంలోని స్పోర్ట్స్ అథారిటీ కార్యాలయంలో ప్రొఫెసర్ రాజేశ్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ.. ఈ నెల 19, 20వ తేదీల్లో ఉస్మానియా యూనివర్సిటీ అథ్లెటిక్ టాక్ మైదానంలో తెలంగాణ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ చాంపియన్‌షిప్‌లో బాల బాలికల విభాగాల్లో అండర్-14, 16, 18, 20 వారికి పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

డ్రగ్స్ విక్రయిస్తున్న ముగ్గురి అరెస్ట్

సిటీబ్యూరో, సెప్టెంబర్ 12 (నమస్తే తెలంగాణ): ముగ్గురు స్నేహితులు మూడు రకాల డ్రగ్స్‌ను ఒకేచోట విక్రయిస్తుండగా ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ టీమ్ వారిని పట్టుకున్నారు. షణ్ముఖసాయి, జూపాక నందు, ఉమేశ్ చంద్ర స్నేహితులు. ఈ ముగ్గురు గుండ్ల పోచంపల్లి ఏరియాలో డ్రగ్స్ విక్రయిస్తుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని అరెస్ట్ చేసినట్టు ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ డీఎస్పీ ఆర్.తిరుపతి యాదవ్ తెలిపారు. వీరి వద్ద నుంచి రూ.2.60 లక్షల విలువ చేసే 2.11 కేజీల గంజాయి, 0.68 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్, 250 గ్రాముల ఆశిష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ ముగ్గురు స్నేహితులు ఉన్నత చదువులు చదివి, మంచి ఉద్యోగాలు చేస్తున్నప్పటికీ డబ్బు కోసం డ్రగ్స్ అమ్మకాలకు పాల్పడుతూ ఉన్నారని డీఎస్పీ తెలిపారు.

విద్యార్థులందరికీ సమాన హక్కులు కల్పించాలి

నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయంలో మేనేజ్‌మెంట్ విద్యార్థుల ఆందోళన

నల్సార్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు

శామీర్‌పేట, సెప్టెంబర్ 12: న్యాయ విద్యాలయంలోనే సరైన న్యాయం జరగడం లేదని విద్యార్థులు విమర్శించారు. విద్యార్థులందరికీ సమాన హక్కులు, సౌకర్యాలు కల్పించాలంటూ గురువారం నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయంలోని అడ్మినిస్ట్రేషన్ ఎదుట ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేసి, ప్రధాన గేటు ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. నల్సార్‌లో చదువుతున్న విద్యార్థులకు కల్పించాల్సిన సౌకర్యాలను కల్పించకుండా.. మేనేజ్‌మెంట్ విద్యార్థులను రెండో పౌరులుగా పరిగణిస్తున్నారని ఆరోపించారు. లక్షల రూపాయలు ఫీజులు కట్టి మేనేజ్‌మెంట్ కోర్సులో చదివే విద్యార్థులను చిన్న చూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్సిటీ విద్యార్థి సంఘంలో సభ్యులుగా కూడా లేకుండా చేస్తున్నారన్నారు. సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అడ్మినిస్ట్రేషన్ విభాగం అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని తెలిపారు. ఎల్ఎల్‌బీ చదివే విద్యార్థులకు ఉన్న ప్రాధాన్యత వేరే ఇతర కోర్సులు చేసే వారికి లేదన్నారు. యూనివర్సిటీలో మొత్తం 1200 మంది విద్యార్థులు ఉంటే ఎల్ఎల్‌బీ కాకుండా ఇతర కోర్సుల్లో చదివే విద్యార్థులు 500 మంది ఉన్నారని వివరించారు. యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ విభాగం అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ట్రోఫీ ప్రదానం చేసిన జగన్‌మోహన్‌రావు

హైదరాబాద్, ఆట ప్రతినిధి: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) ఆధ్వర్యంలో జరిగిన అండర్-16 ఇంటర్‌స్కూల్స్ టోర్నీలో గౌతమ్ జూనియర్ కాలేజీ విజేతగా నిలిచింది. గురువారం జరిగిన ఫైనల్లో గౌతమ్ కాలేజీ 62 పరుగుల తేడాతో డీపీఎస్ (నాచారం)పై విజయం సాధించింది. తొలుత గౌతమ్ టీమ్ 40.4 ఓవర్లలో 175 పరుగులు చేసింది. చరణ్‌తేజ (96 నాటౌట్) రాణించాడు. ఆ తర్వాత లక్ష్యఛేదనకు దిగిన డీపీఎస్ టీమ్ 45.4 ఓవర్లలో 113 పరుగులకు ఆలౌటైంది. రియాంశ్ శర్మ(41) ఫర్వాలేదనిపించగా, వరుణ్(3/19) మూడు వికెట్లు తీశాడు. విజేత జట్టుకు హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు ట్రోఫీ అందజేశారు. ఈ కార్యక్రమంలో భారత మాజీ క్రికెటర్ వెంకటేశ్‌ప్రసాద్, హెచ్‌సీఏ కార్యదర్శి దేవరాజ్, కౌన్సిలర్ సునీల్ అగర్వాల్ పాల్గొన్నారు. అపెక్స్ కౌన్సిల్ బాధ్యతలు చేపట్టిన తర్వాత హైదరాబాద్ క్రికెట్ రూపురేఖలు మారిపోయాయని జగన్ పేర్కొన్నారు. దాదాపు 1.50 కోట్ల వ్యయంతో రాష్ట్ర వ్యాప్తంగా సమ్మర్ క్యాంప్‌లు నిర్వహించామని తెలిపారు.

కుషాయిగూడలోని మేడ్చల్, మల్కాజిగిరి కోర్టులో 4వ అదనపు డిస్ట్రిక్ట్ సెషన్స్ కోర్టు ప్రారంభోత్సవంలో హైకోర్టు జడ్జి అభినంద్‌కుమార్ షావిలికి జ్ఞాపికను అందజేస్తున్న బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి తదితరులు

సత్వర న్యాయం అందించేందుకు అదనపు కోర్టులు

హైకోర్టు జడ్జి అభినంద్ కుమార్ షావిలి

చర్లపల్లి, సెప్టెంబర్ 12: కక్షిదారులకు సత్వర న్యాయం అందించేందుకు అదనపు కోర్టులను ఏర్పాటు చేస్తున్నామని హైకోర్టు జడ్జి అభినంద్‌కుమార్ షావిలి పేర్కొన్నారు. కుషాయిగూడలోని మేడ్చల్, మల్కాజిగిరి కోర్టులో నూతనంగా ఏర్పాటు చేసిన 4వ అదనపు డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టును హైకోర్టు జడ్జి బి.విజయ్‌సేన్ రెడ్డి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బాల భాస్కర్‌రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోర్టుల్లో సత్వర న్యాయం అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా అదనపు కోర్టులు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలంటూ బార్ అసోసియేషన్ సభ్యులు దృష్టికి తీసుకువచ్చారని, జిల్లాలో అదనపు కోర్టుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా, లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకునే విధంగా కేసుల పట్ల అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా 1వ అదనపు జిల్లా జడ్జి రఘునాథ్‌రెడ్డి, జిల్లా జడ్జీలు విక్రం, కిరణ్‌కుమార్, మహేశ్‌నాథ్, దీప్తీ మానస, అరుణ్‌తేజ్, రవీందర్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మోహన్, కార్యదర్శి శ్రీకాంత్‌తో పాటు పెద్ద సంఖ్యలో న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

గంగాధర్ (ఫైల్)

అమీర్‌పేట, సెప్టెంబర్ 12: ఎర్రగడ్డ భరత్‌నగర్ ఫ్లై ఓవర్‌పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు ఆర్టీసీ బస్సు వెనుక చక్రం కిందకు వెళ్లడంతో మృత్యువాత పడగా, మరో వ్యక్తి తీవ్ర గాయాలకు గురయ్యాడు. ఈ ఘటన సనత్‌నగర్ పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. కూకట్‌పల్లి ప్రగతినగర్‌కు చెందిన కాట్రగడ్డ గంగాధర్ (50), విజయ రామరాజు గండిమైసమ్మ సమీపంలోని వయాట్రిస్ సంస్థలో ఉద్యోగం చేస్తున్నారు. వీరు బుధవారం రాత్రి మూసాపేట నుంచి ఎర్రగడ్డ వైపు తమ బైక్‌పై భరత్‌నగర్ ఫ్లై ఓవర్ మీదుగా వెళ్తున్నారు. అయితే, గుర్తు తెలియని ద్విచక్ర వాహనం వీరిని ఢీకొన్నది. దీంతో బైక్ అదుపు తప్పడంతో వెనుక కూర్చున్న కాట్రగడ్డ గంగాధర్ ప్రమాదవశాత్తు అదే సమయంలో వెనుక నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సు వెనుక చక్రాల కిందపడిపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్ర గాయాలకు గురైన విజయరామరాజును చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

ST.PIOUS X P.G AND MBA COLLEGE FOR WOMEN
Managed by Congregation of Catechist Sisters of St.Ann
Affiliated to Osmania University, Re-accredited with 'A+' Grade by NAAC
Snehapuri Colony, Near Habsiguda, Nacharam Road, Hyderabad- 500076
Ph. No. 7680924460, 7093324460, 9849725030
Web site : stpiouscollege.org Email :stpiouscollege@yahoo.co.in

ADMISSION NOTIFICATION - 2024-2025
Under Category 'B' Seats (Management Quota)
Applications are invited for MBA / M.Sc. Courses Courses under 'B' Category (Management Quota)

MBA	- 36	M.Sc. (Nutrition & Dietetics)	- 06
M.Sc. (Microbiology)	- 06	M.Sc. (Organic Chemistry)	- 06
M.Sc. (Biochemistry)	- 06	M.Sc. (Data Science)	- 08
M.Sc. (Mathematics with Computer Science) - 08			

- Application forms can be had from college office on all working days.
- ICET / OU CPGET not qualified candidates also can apply

Sd/- Secretary

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం
★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. ఆఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085
NT-331742

కేరళ ఆయుర్వేద పంచకర్మ
★శ్రీ రామాంజనేయ కేరళ ఆయుర్వేద పంచకర్మ, పటాన్ చెరు, స్పైన్ (వెన్నుపూస) సమస్యలు, డిస్క్ ప్రాబ్లమ్స్, పర్మినెంట్ క్యూర్ చేయబడును. సంప్ర: డా. సి.హెచ్.రావ్, ఫోన్: 9441279624.
NT-331761

TRAINING
★Boost your Career with Certified IT Trainers! We provide Software Training with Placement Assistance at ISAPI LEARN, Boduppal. Contact: 9059888044.
NT-332526

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927.
NT-332636

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-332623
★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి, మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9398709618.
NT-333108

BUSINESS OFFER
★మంచి ప్రాఫిట్‌గల బిజినెస్‌కి బిస్కెట్స్ & జనరల్ ఐటమ్స్ హోల్‌సేల్ చేయడానికి ఇన్వెస్ట్‌మెంట్ పార్టనర్స్ కావలెను. 8106734546.
NT-332644

BUSINESS
★Wanted 7 to 14 Acres of land in R1 Zone for High-Rise Iconic Towers of 40 floors, on attractive terms, around ORR. Call: 9912188833.
NT-04317

TOURS & TRAVELS
★మహాదేవ టూర్స్: 20/09 చార్‌ధామ్ 26 వేలు 12 క్షేత్రా; 06/11 కాశీ 16 వేలు 7 క్షేత్రా; 25/11 రామేశ్వరం 19 వేలు 25 క్షేత్రా; 20/11 కామాఖ్యా + భూశీ 13 క్షేత్రా 30 వేలు స్లీపర్ బస్సు. @ 9908844377.
NT-336713

OLD AGE HOME
★వృద్ధులు, Rtd. ఎంప్లాయిస్ విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి, 24/7 మెడికల్ సర్వీస్, ఉప్పల్ మరియు ECIL- కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. ఫోన్: 7981467036, 9391039990, 8074327715.
NT-331743

PLOT FOR SALE
★షాద్‌నగర్ @ కేశంపేట్‌లో DTCP లేఔట్‌లో, ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 40 EMI పద్ధతిలో 75 గజాల ఓపెన్ ప్లాట్స్ కలవు. నెలకు 10 వేలు మాత్రమే. డైరెక్ట్ కంపెనీ ఆఫర్. సైట్ విజిట్ కొరకు: 9949695027.
NT-331722

PLOT FOR SALE
★ఔషపూర్ & కేపాల్ దగ్గరలో 100 ఫీట్ రోడ్ ఫేసింగ్‌తో HMDA ప్రాజెక్ట్, 70% బ్యాంకు లోన్‌తో కలదు. స్పాట్ రిజిస్ట్రేషన్. సంప్రదించండి: 9494810299.
NT-339550
★ఫ్యూచర్ సిటీ: కేవలం 8 లక్షలకే DTCP వెంచర్‌లో సామాన్యుడికి అందుబాటు ధరలో ప్లాట్ రేరా గేటెడ్. సంప్రదించండి: 9640878566.
NT-336711
★DTCP Layout @ Nandiwanaparthy (Yacharam) 10,299/- per Sq.yd.; YDTA Layout Yadagirigutta 9,299/- per Sq.yd. Call for more Details: 9553147826.
NT-325791

HMDA PLOTS
★ఔషపూర్ కేపాల్ ఎయిమ్స్ దగ్గరలో 100 ఫీట్ రోడ్ ఫేసింగ్ లేఔట్ & 70% బ్యాంక్ లోన్ సౌకర్యంతో అన్ని రకాలుగా అభివృద్ధి చెందిన మా HMDA ప్రాజెక్టులో ప్లాట్లు కొనే సువర్ణ అవకాశం. మొదటి 5 ప్లాట్ల బుకింగ్‌కు 5 గ్రాముల బంగారం ఉచితం. సంప్ర: శంకర్-9848028322.
NT-336701

LAND FOR SALE
★ఊటీ (Ooty Tamilnadu) ఆహ్లాదకరమైన వాతావరణంలో 8 ఎకరాల భూమి, ఇల్లు గెస్ట్‌హౌసెస్ & రిసార్ట్స్ విల్లాలు కట్టుటకు అమ్మబడును. 9500108888.
NT-326226

TO-LET-COMMERCIAL
★18 Lakhs per month Sale, Top Brand Tiffins Center for Lease at Karmanghat. Contact: 9848991127
NT-334801

WANTED
★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు టెలికాలర్స్ శాలరీ. 8K to 20K మరియు టీం లీడర్స్ శాలరీ: 25K to 1 Lakh వరకు. ఇన్సెంటివ్ + అలవెన్స్ కలదు. ఫోన్: 7842520541, 9440515793.
NT-333110
★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో మార్కెటింగ్ చేయుట కొరకు స్త్రీ, పురుషులు, గృహిణులు, రిటైర్డ్, విఆర్ఎస్ మరియు ఎల్ఐసి వారు కావలెను. (పూర్తిరోజు), (కొంత సమయం). వయస్సుతోకానీ చదువుతోకానీ సంబంధం లేదు. అర్హత, అనుభవాన్నిబట్టి హోదా నిర్ణయించబడును. సంప్రదించండి: 8317650709.
NT-336708
★ఇంట్లో ఇంటిపని, వంటపని చేయుటకు ''ఆంధ్ర ఆడ వంటమనిషి'' కావలెను. మంచి జీతం + ఫ్రీ ఫుడ్ + ఫ్రీ వసతి ఇవ్వబడును. ఫోన్: 9985168764.
NT-331680

CHANGE OF NAME
★I, ET RAO NAGESVVAR alias E NAGESWARA RAO alias E N RAO alias NAGESHWAR RAO EETI S/o. E MADHAVA RAO R/o. H.No. 29/1297/A/1, Santosh Nagar Colony, Kapra Yapral, Medchal Malkajgiri, Telangana-500087. Changed my name to ET RAO NAGESVVAR.
NT-333128
★I, LAVANYA, W/o. THUMMALA KONDAL REDDY, H.No: 1-133, PLOT No. 1/A, SRI SAI HOMES PHASE -2, GURRAMGUDA, Ranga Reddy District-501510, Changed My Name As THUMMALA LAVANYA REDDY.
[TT-11287]
★I, Indira W/o Sher Raju Reddy R/o Flat No 103, Shiva sakthi Residency, Keshavanagar, Boduppal Medipally Mandal Medchal Malkajgiri dist. has changed my name as SHER INDIRA REDDY
NT-332650

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను
• సెక్యూరిటీ గార్డ్స్ (పురుషులు/స్త్రీలు)
• వాలెట్ పార్కింగ్ డ్రైవర్స్
ఇంటర్వ్యూ తేదీ: 12, 13, 14, 15, 16వ తేదీలు, సెప్టెంబర్ 2024
ఆధార్ కార్డు జెరాక్స్‌ను మీ వెంట తీసుకురాగలరు.
అడ్రస్: నాన్కింగ్, మణికొండ, ఆర్టీసీ x రోడ్
85001 99996, 99893 07271
RAKSHANA SECURITY FORCE (P) LTD.

CHANGE OF NAME
★I, Khaja Khan R/o. H.No: 1-7-68, Temple Alwal, Secunderabad-10 have changed my minor daughter's name from Omera Fatima to Omera Fathima.
NT-37757
★I, Udaykanth Pilly (in my son's Passport no.N7742194) S/o. Late P.V. Prabhakar Rao R/o. 2-2-647/A/12, Sai Baba Nagar, Shivam Road, Amberpet, Hyderabad-13, Telangana. Have changed my name as Pilly Prabhakar Udaykanth.
NT-38445

LOST
★I, Anjaneni Anjaneyulu S/o. Late A.Sathaiah R/o. H.No. 1-8-B, 38F Flat-04, MIG II, Baghlingampally, Hyderabad-44, Telangana. Have lost my Original Sale Deed Doc. no. 881/2016 While Shifting my home. If found call. 9705200075
NT-98441
★I KAMALA AGARWAL W/o Vijendra Kumar Agarwal R/o Flat No. 106 Sunitha Estates Fortune Royal One D.No. 8-2-585/3, Road No.8 Banjara Hills Hyderabad I lost my office Flat link document No.365/1995 dated 7-1-1995 issued by SRO Banjara Hills Hyderabad, while traveling from Indradhanush Apts Banjara Hills road No.2 to Madhuranagar Maitrivanam near Sarathi Studio Yousufguda Hyderabad. If any body found please call to 9701244899.
NT-336716
★I, HarshaVardhan Reddy Javvaji S/o Venkateswara Reddy Javvaji, R/o: A506 Ananda Bayhills, Narsingi Municipality, Gandipet (M), R.R Dist-75, T.S. have misplaced my Passport no V0510337 after my international trip to Singapore from which I was back in India on 25-01-2024. If Anyone found Pls Cont: 9989797699
NT-335051
★I, SREEMANTHULA PURNAMMA W/o. S YADAGIRI, R/o. H.No. 20-169/2/B/2, RB Nagar, Shamshabad (V) & (M), R.R (D), T.S. I have Lost original link Regd. Sale Deed Doc No. 1231/2002, Dt. 28/03/2002 Regd. at SRO Shamshabad, Lost on Dt: 20/06/2024, While shifting Old Home to New Home at RB Nagar, Shamshabad Area. If any found please Contact: 9494746341.
NT-333126
★I, Kalyan Krishna Chandaluri S/o. Venugopala rao, R/o. Flat No. 202, B-Block, Ushodaya Towers, Gangaram, Chandanagar, Hyd-500050, T.S. I Lost My Original Passport with bearing No.Z3951625 While Cleaning My Residency. If any found: 8897744949
NT-333129

**గమని